జరుగబోవు రెండవ మహాసభలో జరుగు ప్రధాన కార్యము మహాసభకార్య క్రమ నియమావళిని రూపొందించుట ఇంతకు పూర్వము సేకరించిన మహాసభయొక్క కార్యవర్గమువారు సిద్ధపరచి, అంగీకరించి, పైనపేర్కొన జడిన సంస్థలకు వాటివిభాగములను పంపి యున్నారు. అయినను ఈమహాసభలో ఆచిత్తు అంగీకరింపబడినచో కాని దాని పరిశీలనము అమలు జరుగజాలదు- ఈ నియమావళి పరిశీలనము పైన చెప్పిన 1297 సంస్థల ప్రాతినిధ్యముల యొక్క స్థాయిసంఘ మేర్పడును అట్టిస్థాయి సంఘమేర్పడుటకు కొన్ని నెలలైన పట్టును కనుక ఈమహాసభలో స్థాయి సంఘము స్థాపితమగువరకు కార్య ము నిర్వహించుటకును స్థాయి సంఘమును క్రమప్రకారము ఏర్పరచు టకు వలయుసభలను సమావేశములను రాజ్యమందంతను పెలకొల్పుటకును, పటిష్టముగా తదేకదీక్షతో పనిచేయగల అధ్యక్షుడు, కార్యవర్గసభ్యులను ఎన్ను కొనబడవలయును. ఇతర తీర్మానములు కొన్ని అంగీకరింప బడుటయు అవస రమే అయినను ప్రధానమైన-ని నియ మావళినంగీకరించుటయే, ఇది కానిది ఉద్యమము జలపడదు. సక్రమముగా నడువజాలదు.

తెలంగాణములోని, స్థానిక సంస్థల ప్రతినిధులకు, స్థానిక స్వపరిపాలనయం దు అభిమానముగలవారు బహుళ సం ఖ్యలో ఈ మహాసభయందు పాలొ నుట అవసరము.

సికింద్రాబాదు మునిసిపల్ కార్పొ రేషనుసభ్యులును, సభ్యురాండ్రును మహాసభను జయప్రదముగా నిర్వహిం చుటకు అవిశ్రాంతముగా పాటుపడు చున్నారు. పరస్థలముల నుండి వచ్చు అతిథులకు బసలు ఏర్పాటు చేయుచు న్నారు. సర్వసౌకర్యములను సమ కూర్చు యత్నములు ఆహ్వానసంఘ కార్యకర్తలు జరుపుచున్నారు.

ప్రతినిధులును ప్రేక్షకులును ఎక్కువ సంఖ్యలో వచ్చి దేశక్షేమమునకు ముఖ్యాభివృద్ధికరమగు ఈ మహాసభను జయప్రదముగా చేసెదరుగాక!

ఇట్లు

(ఒక హితైషి)

12- 9- 1955

విద్యార్థులు భూదానోద్యమాన్ని బలపరచవలసిందిగా అయన విజ్ఞప్తి చేశారు. ఉద్యమంలో పనిచేసే వ్యవధి తమకు లేకుంటే సంపత్తిదానమిచ్చి అయినా తోడ్పడవలసిందని అయన కోరారు.

శ్రీ బలకర్ణిహూడా భూదానోద్య మం ప్రపంచ ఖ్యాతి నార్జించిన విశేషా లను తెలిపారు.

శ్రీ నాగరాజ్ వందనసమర్పణతో ముగిసింది.

ఉపాధ్యాయుల తొలగింపు

అయ్యా-

మలక్‌పేటబజారు ఉన్నతపాఠశాల పాలకవర్గము సవ్యముగానడవనేయుట లేదని తెలుకతి పాలకవర్గమునరద్దు చేయుచు విద్యాశాఖవారు క్రొత్త పాలకవర్గమును ఏర్పరచి యుండిరి- క్రొత్తపాలకవర్గముకూడ యింతవర కుచేసినపని శూన్యము, ప్రభుత్వము వారు ఈసంవత్సరము ఎనిమిదవతరగతి తెలుగు మీడియముతో తెరువవలసిన దనుకోరగా అవని జరిగియుండలేదు: పాలకవర్గసభలు సరిగాజరుగుటలేదు- పాఠశాలవని బంధించిపోకుండ గత సంవత్సరములో కార్యదర్శి నలుగురు ఉపాధ్యాయులనునియమించియుండిరి- వారందరును తగినయోగ్యతలుగలవారే వారిప్రావేశము యుపుడుపూర్తి అయి నది- వారిని మిక్కిలి తృప్తికరముగా నున్నట్లు ప్రధానోపాధ్యాయునిచే చెప్పబడినది. ఈవారము పాలకవర్గ ములో తొలదిమంది సభ్యులుమాత్రమే సమావేశమైరి- ఈ సమావేశమునకు అధ్యక్షుడుగాని, కార్యదర్శి గాని, ముఖ్యులు అనుభవజ్ఞులునగు చాల మంది సభ్యులుగాని వచ్చియుండలేదు చాలాముఖ్యమైన విషయములు చెప్పు లుచర్చింపవలసియుండగా వానినెల్ల వెనుకటివే ఎనిమిదిమంది ఉపాధ్యా యులకు అక్టోబరు 1వ తేదీనుండి పని నుండి తొలగించబడునట్లు నోటీసులు 6-9-55 తేదీన జారీచేసినారు- ఇందు సెక్రటరీచే నియమింపబడిన నలుగురి ఉద్యోగములు ఆమోదింపవలసి యుం డగా దానికిబదులు వారిని సంవత్సర మధ్యములో 25 రోజులనోటీసుతో తొలగించుచున్నారు- ఆకాలీలలో మరలక్రొత్తవారిని నియమించకతప్పదు అట్టివారిస్థితులలోపకారణము, లోపము లేకుండ పాతవారిని సాగనంపుట తమవారిలెవరికోరకో యీ కాలీలు చేయించుచున్నట్లు కనబడకమానదు- పైనలుగురేగాక ప్రధానోపాధ్యాయు డు, మరొకఉపాధ్యాయుడు డ్రిల్లు మాస్టరు, గుర్తుస్తూకూడ నాటితో ఉద్యోగమునుండి తప్పుకోవలసియున్న ది- ఇంతనిర్దాక్షిణ్యముగ ఎనిమిది మందిపొట్టపై కొట్టుట న్యాయము కాదు- కనుక ప్రభుత్వము, ప్రజాసేవ కులను నాయకులు పెంటనే దయను పుచ్చుకొని ఈఅన్యాయమును అరికట్ట వలసియున్నది. ఇట్లు

బి. తిమ్మలరావు

పట్టు సబర్బ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు. 10-9-55

హయిదరాబాదు రేడియో

గ్రామీణ కార్యక్రమాలసలహా సంఘం

న్యూఢిల్లీ సెప్టెం 12

ఆల్ ఇండియా రేడియో హైదరా బాదులోక్రింద గ్రామీణ కార్యక్ర మాల సలహాసంఘానికి యీక్రింది సభ్యులు నియమింపబడ్డారు: 1. శ్రీ గంగుల శాయిరెడ్డి, జిడికలపోస్టు పటేల్, నల్లగొండజిల్లా 2. రాణి జె. లలితాదేవి, దుర్గానివాస్, బైరబాద్, హైదరాబాద్ 3. శ్రీ యమ్. నర్సింగరావు, (కాంగ్రెసభ్యుడు) భారత సేవక్ సమాజ్ హయిదరాబాద్ ప్రాంతీయశాఖ, కాంగ్రెసభ్యుల క్వార్టర్సు, హయిదరాబాదు,

శ్రీ గంగుల

501 సబ్బులలో ఉతికి
మీపుడు ఎంత కాలము మన్నును-
ఎంత శుభ్రము!

ఈ రెండూ కలిపితే,
మాక్సిమం
పెరుగుగా దొరకును. ఇవి మీకు
డబ్బును పొదుపు చేయును. గుడ్డలను కాపాడును.
అంతే గాక ఇంటివద్ద ఉతుకు పని మీకు తాం
తేలిక చేయును

ఇండియా పెట్టుబడితో, ఇండియా నిర్వహణ
క్రింద, ఇండియాలోనే తయారవుతున్నది.

మళ్లీ సైగాన్‌లో అల్లర్లు

100 మంది తిరుగుబాటుదారుల మృతి

సైగాన్, సెప్టెం 11

తిరిగి సైగాన్‌లో కొట్లాటలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నోడీన్ దియం సేనలతో తిరుగుబాటుదారులు కలబడినందువల్ల 100 మంది తిరుగుబాటుదారులు మళ్ళీ చనిపోయారు.

గత నెల రోజులుగా దక్షిణ వియట్‌నాంలో అల్లర్లు లేవు. మళ్ళీ ప్రారంభమైన యీ కొట్లాటల్లో 20 మంది ప్రభుత్వ సైనికులు గాయపడ్డారు.

కోలార్ వర్కర్లనమ్మె

బెంగుళూరు, సెప్టెం 12

కోలార్ బంగారు గనుల్లోని వర్కర్లు 16 వేల మంది ఇప్పటికి 5 రోజులుగా నమ్మె జరుపుతున్నారు. 1952 సంవత్సరపు బోనస్, జీతాల పెంపుదలను గూర్చి యీనమ్మె జరుగుతున్నది. కోలార్ ప్రాంతంలో గల మూడవబంగారుగని సంస్థానంలో మాత్రం సమ్మె లేదు.

ఇండో - పాక్ వరదనిరోధక చర్చలు

కరాచీ, సెప్టెం 12

హుస్సేనీవాలా ప్రాంతంలో వరదలనిరోధానికి పాకిస్థాన్ భారత ప్రభుత్వాలు సంయుక్తంగా తీసుకోదలిచిన చర్యలను గూర్చి కరాచీలో ప్రారంభమైన చర్చలు మొన్ననే అంతమయ్యాయి. ఉన్నత స్థాయిని యీ చర్చలు తర్వాత కొనసాగుతాయట.

సముచిత సమ్మేళనం

పాడ్‌నగర్‌లో స్కౌట్లు గైడ్ల ఉద్యమాన్ని గూర్చి శ్రీ నాయక్ వివరణ

పాడ్‌నగర్, సెప్టెం 12

"జాతీయ అంతర్జాతీయ తత్వాల సముచిత సమ్మేళనకు స్కౌట్లు గైడ్ల ఉద్యమం" అని నిన్న నిక్కడ స్కౌట్లు, గైడ్ల చీఫ్ కమిషనర్ శ్రీ ఆర్. ఎస్. నాయక్ 1200 మంది స్కౌట్లు గైడ్ల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు. ఈ స్కౌట్లు గైడ్లు ప్రత్యేక రైలులో నిన్న ఇక్కడికి వచ్చారు.

శ్రీ ఆర్. ఎస్. నాయక్ ఇంకా ఇలా తెలిపారు:

"యువజనుల్లో ఉత్తమ లక్షణాలను కల్పించడానికి అనేక సంస్థలు పనిచేస్తున్నాయి. దేశానికి, ప్రపంచానికివ్యక్తి తన జీవితానైన సహాయాన్ని అందించేయడానికి వీలుగా యీ ప్రపంచ వ్యాప్తమైన స్కౌట్లుగైడ్ల ఉద్యమం ఉద్దేశింపబడింది. ఈ ఉద్యమం జాతీయాంతర్జాతీయ తత్వాల సముచిత సమ్మేళనం. మనజాతిని గూర్చి గర్వపడవలసినదే. ఇతర జాతుల్లోని మంచి గుణాలను నిరాకరించరాదు. తమ హక్కులను ప్రత్యేకతలను కాపాడుకుంటూ ఇతరులకు కూడా అట్టి హక్కులు ప్రత్యేకతలను కల్పించడానికి పూనుకోవాలి.

ఈ స్కౌట్లు, గైడ్ల ఉద్యమంలో ముఖ్యాశయం బలహీనులకు సేవచేయడం. ఇతరుల బలహీనతకు ఆనందాచేసుకోడమంటూ ఏమీ లేదు."

ఆయన యువజనుల్లో క్రమశిక్షణ, కాయకష్టం చేయాలన్న తత్వం ఎంత అవసరమో తెలిపారు.

[ఎ- ఎస్- ఎస్]

గోవా గ్రామంలో భారత పతాకం

ఆజాద్ గోమాంతకదళ కార్యకర్తలచే ప్రతిష్ఠాపన

సావంత్‌వాడి, సెప్టెం 12

పెర్నెంబుహాల్‌లో హరాకాం గ్రామ పోలీసు చౌకీమీద ఆజాద్ గోమంతకదళ రహస్య కార్యకర్తలు దాడిచేసి భారతజాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పోలీసులకు, కార్యకర్తలకు జరిగిన సంఘర్షణలో ఇద్దరు సోల్జర్లు గాయపడ్డారు.

ఆత్మారాం గనాన్ అను గోవా పోలీసు దోపబుర్గ పోలీస్ చౌకీకిచేరి తాను ఆజాద్ గోమంతకదళంలో చేరదలచినట్లు ప్రకటించాడట. పోర్చుగీసు అధికారులాతనికి గత మూడునెలలుగా జీతం యివ్వడం లేదు.

పి. ఎస్. పి. కి 300 మంది రాజీనామా

ఆగ్రా, సెప్టెం 12

ఫిరోజాబాద్ ప్రాంతానికి చెందిన 300 మంది ప్రజా సోషలిస్టులు ఒక్కసారిగా తమ పార్టీనుండి రాజీనామా ఇచ్చారు.

వీరు కాంగ్రెస్‌లో చేరదలచి ఆగ్రా జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శికి దరఖాస్తులు పెట్టుకున్నారు కూడా.

రష్యా-జర్మన్ చర్చలు బుధవారంతో సమాప్తి

మాస్కో, సెప్టెం 12

రష్యా - పశ్చిమ జర్మనీ సంప్రదింపులు బుధవారం నాటితో ముగియగలవు. కోనాడ్ అడినోవర్ ఈసాయంత్రం తిరిగి బాన్ వెళ్ళిపోతాడు. బుధవారంనాడే ఫిన్లండ్ అధ్యక్షుడు జూహో కుస్తీ పసికిల్ మాస్కోవస్తారు.

వాడేయ్యవ్యాపారాలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారు రేట్లు)

హైదరాబాద్ 10-9-55

120 శేర్ల వల్లా ఒక్కంటికి	
పసుపు	200-0-0 220-0-0
పెసుర్లు	25-8-0 29-0-0
దొడ్డబియ్యం	39-0-0 41-4-0
సెంబర్లు	42-8-0 43-0-0
సాంబర్లు	49-0-0 51-0-0
నూకలు	26-0-0 30-0-0
గొట్టెబియ్యం	34-0-0 34-8-0
కందులు పెద్దవి	34-0-0 35-8-0
కందులు చిన్నవి	29-8-0 30-8-0
మినుములు	35-8-0 37-8-0
లంకలు	26-8-0 27-8-0
సెనగలు	26-0-0 29-0-0
బెల్లం	20-0-0 31-0-0
తెల్లజొన్నలు	22-8-0 25-8-0
మిరపకాయలు	95-0-0 155-0-0
ఉల్లిగడ్డ కొత్తది	7-0-0 11-0-0
ఉల్లిగడ్డ చిన్నది	18-0-0 19-4-0
చింతపండు	20-0-0 25-0-0
కరుమలు	27-8-0 28-0-0
తెల్లనువ్వులు	68-0-0 78-0-0
ఇలాతివలుకుచిన్నది (వడ్లకి)	37-0-0
బోధనశెక్కరి (నూ॥ 1 కి)	87-8-0
ఆముదాలు	31-8-0
పెద్దకందిపప్పు	46-0-0
చిన్న కందిపప్పు	43-0-0 44-0-0
శనగపప్పు	37-0-0 38-0-0
పెసరపప్పు	48-0-0
మినుపపప్పు	59-0-0 60-0-0
లంకపిండి	35-8-0 36-0-0
యిప్పపలుకు	36-0-0 36-8-0
16 శేర్ల మణుము	
ధనియాలు	10-0-0 11-8-0
జీలకర్ర	5-0-0 6-0-0
12 శేర్ల మణుము	
అల్లం	4-0-0 4-8-0
యెల్లిగడ్డ	2-8-0 4-0-0
పచ్చిమిరపకాయ	10-0-0 10-2-0
40 శేర్ల మణుము	
నెయ్యి	95-0-0 115-0-0

ఈ ప్రకారము ఈ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టినవరుకలు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

జనసంఘ ప్రచారం

పూనా, సెప్టెం 12

స్థానికంగా జనసంఘం ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లోని సినిమా హాళ్ళలో ఇతర స్లైడ్లతోపాటు జనసంఘ సభ్యులు కావలసిందిగా ప్రేక్షకులకు విజ్ఞప్తి చేస్తూ కూడా స్లైడులు చూపించబడుతున్నవి.

గ్రామస్వరాజ్యం

ఆంధ్రమంత్రి ఉద్బోధన

కర్నూలు, సెప్టెం 12

ప్రజాద్రవ్యాన్ని సక్రమంగా, జాగ్రత్తగా ప్రజా శ్రేయస్సుకొరకు ఖర్చుపెట్టి గ్రామస్వరాజ్యాన్ని విజయవంతము చేయవలసిందిగా స్థానిక స్వపరిపాలనశాఖమంత్రి శ్రీ J.V. నాగేశ్వర్రావు పంచాయతులకు ఉద్బోధించారు. ఆ మన కర్నూలు పరిసరాలలోని పంచాయత్ గ్రామాలను పరిశీలించారు.

నియమనిబంధనలకు వ్యతిరేకంగా డబ్బు ఖర్చుపెడితే ముందు సర్‌చార్జి తగులుతుంది, తర్వాత పదవులు పోతాయని ఆయన తన్నారు.

ఆంధ్ర ప్రభుత్వం గ్రామ ప్రసార శాఖ ఆంధ్రరాష్ట్రి ప్రజలకు రేడియో పట్ల శ్రద్ధానక్తులు కలిగించేందుకు ఒక స్కీము తయారుచేసింది. రాష్ట్రంలో 1500 రేడియో సెట్లున్నాయి- 60 వేల ఖర్చుతో గ్రామ ప్రసార వర్గాన్ని ఆమలు జరిపేందుకు ఒక మునిసిపల్ బోనస్ సర్వే జరిగింది కూడా.

శ్రీ ధేబర్ 'హైదరాబాద్' రాక

డిశంబరు నెలలో

హైదరాబాద్, సెప్టెం 12

భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు.ఎన్. ధేబర్ ఈనెలాఖరులో హైదరాబాద్ వస్తారు. ఆయన నగరంలో మూడురోజులు ఉంటారు. ఈసందర్భంలో శ్రీ ధేబర్ తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలు పర్యటించగలరట-

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

బుధవారం, సెప్టెంబర్ 14

ఉ॥ 6-50 *సుప్రభాత్ (భ),6-55 కార్యక్రమ వివరణ 7-00 తె. వా, 7-15 పర్వతనేని వీరయ్యచౌదరి 7-45 బన్వరీలాల్: భజన్ 8-00 ఆం. వా, 8-15హిం. వా, 8-30 ఎన్- ఎన్- బాలముకుంద్: విలంబిత్, ధృత్ 9-00 *ప్రసారసమాప్తి.

మ॥ 12-30* మిశ్రసంగీత్(భ), ,12-50 మ. వా, 1-00 సారంగి, మిశ్రవీణ (భ), 1-10 కృతినుంచి జానపద గీతం (భ), 1-50 తె. వా, 2-00 *ప్రసారసమాప్తి.

3-45 పాఠశాలా కార్యక్రమము (ఆంగ్లం) 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 5-30* ఎన్. ఎస్. బాల్ ముకుంద్: ఖయాల్ ఠుమ్రీయాథనాశ్రీ, విలంబిత్, ధృత్ 6-00 కన్నడ మున కార్యక్రమం 6-30 దేశభక్తి (భ), 6-40 స్థానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ గీతాపారాయణము 7-00 తె.వా. 7-15 గ్రామసీమ విజయ బొబ్బిలి వీధినాటకం 7-45 క. వా, 8-00 మారుపుకొండలు నాటిక రచన: ఆర్. భరద్వాజ (విజయవాడనుండి రేడి) 8-30 ఢిల్లీనుండి ఆంగ్లప్రసంగం రేడి. 8-50 బన్వరీలాల్: భజన్ 9-00 ఆం. వా, 9-15 ఉ. వా, 9-30 పర్వతనేని వీరయ్యచౌదరి 10-30 ప్రసారసమాప్తి.

రు 6/-లకు రిస్టువాచ్

15 జాయల్స్ "Chain System" రిస్టువాచ్ కొరకు నేడే వ్రాయండి 5 సం॥ గ్యారంటీ యివ్వబడును.

పోస్టేజి రు 1/- అధికము.

Standard Watch Co.
Jamma Masjid, Delhi-6.

కృశ్చేవ్ నిరాకరణ

మాస్కో, సెప్టెం 12

రష్యా- జర్మన్ చర్చల్లో కోనాడ్ అడినోవర్ కావించిన ఆరోపణను ఖండిస్తూ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కృశ్చేవ్ జర్మనీలో చేరిన సోవియట్ సేనలు అత్యాచారాలు ఏమీ జరుపలేదన్నాడు. వారు జర్మన్ డెమోక్రాటిక్ రిపబ్లిక్‌ను రక్షించి తమ ధర్మాన్ని నెరవేర్చుకున్నారనీ జర్మన్‌మీద ఎవరైనా దాడిచేసినప్పుడు దాన్ని రక్షించ ప్రయత్నించడం తప్పకూడదని కృశ్చేవ్ అన్నాడు.

పంజాబీ రాష్ట్ర ఉద్యమం

పాటియాలా, సెప్టెంబర్ 12

పెప్సులోని యునైటెడ్ ఫ్రంట్ అసెంబ్లీ పార్టీ నాయకుడు సర్దార్ జ్ఞాన సింగ్ రేరేవాలా మరి 50 వేల మంది సిక్కులు పంజాబీ రాష్ట్రం ఏర్పడకపోయినట్లయితే ఆందోళనచేసి జైలు శిక్షలైనా అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారని తెలుస్తున్నది.

5 వ మహత్తర వారం

వినోదా వారి

'కన్యాశుల్కం'

(తెలుగు)

రాబోవుమార్పు:-

ప్యారడైజ్ మార్కండేయ

సికింద్రాబాదు. వరంగల్.

16-9-1955 సా॥ 3-30 గం॥ గొప్ప విడుదల.

నారాయన్ అండ్ కం. వారి

'కనవవే కన్‌కండ దైవం'

ఇప్పుడు తెలుగు వెండితెరమీదకు వచ్చుచున్నది.

'పతియే ప్రత్యక్ష దైవం'

తా॥ అంజలి- నాగయ్య- లలిత- గణేశన్- ముత్తులక్ష్మి.

గేవాకలర్ నృత్యములను మొదటి వర్యాయము చూచి ఆనందించండి.

చిత్రా టాకీస్ — సికింద్రాబాదు.

Cima.) రాజశ్రీ రిలీజ్.

7 వ ప్రఖ్యాత వారము

ఫిలిమ్‌స్థాన్ వారి

"ముసీంజీ"

తా॥ నళినిజయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్.

దర్శకత్వము:- సుబోధ్ ముఖర్జి.

సంగీతము:- యస్. డి. బర్మన్.

[rupix.] అశోక్ టాకీస్ హైదరాబాద్.

16-9-55 సా॥ 3-30 గం॥ గొప్పవిడుదల

కలకత్తాలో 3 లక్షల రూయలు వసూలయినవి.
నాగపూర్- ఇందోర్- అమృత్‌సర్- జలందర్- లూధియాన- ఢిల్లీ- ప్రదేశములలో ఇలాగే అవుతున్నది.

భాగ్యోదయ పిక్చర్స్ వారి

"నవరాత్రి"

తా॥ నిరుపరాయ్, సప్రు, నిరంజన్, లలితపవార్, మహిపాల్ దేశాయ్.

దర్శకత్వం: రామన్ బి. దేశాయ్.

సంగీతము: చిత్రగుప్త.

ప్యాలెస్ హయిద్రాబాదు. కమల్ హయిద్రాబాదు, మనోహర్ సికింద్రాబాదు.

Trupix. మోతి పిక్చర్స్, 148 కింగ్స్‌వే, సికింద్రాబాదు రిలీజ్.

6 వ సంయుక్త వారం

సాధనా వారి

'సంతానం'

(తెలుగు)

తారలు:- సావిత్రి, నాగేశ్వరరావు, యస్.వి. రంగారావు, రేలంగి, శ్రీరంజని, చలం, అమర్‌నాథ్.

సాగర్ రాజేశ్వర్ రాజరాజేశ్వరి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

(Cima.) ఆలిండియా ఫిల్మ్ కార్పొరేషన్ రిలీజ్.

15-9-55 న బ్రహ్మాండమైన విడుదల.

బొంబాయిలో 33 వ వారం నడచుచున్నది.

బాంబె ఫిలిమ్ ప్రొడక్షన్స్ వారి

'వామనావతార్'

తా॥ నిరుపరాయ్, త్రిలోకకపూర్, సప్రూ, బిపిన్‌గుప్త, రూప్‌లక్ష్మి.

దర్శకత్వం:- రామన్. బి. దేశాయ్. (నాగపంచమి, చక్రధారి నిర్మించిన)

సంగీతము:- అవినాష్ వ్యాస్. (చక్రధారి సంగీత దర్శకుడు)

ప్రభాత్ హయిద్రాబాదు. ప్యారడైజ్ సికింద్రాబాదు.

[Trupix.] జగత్ పిక్చర్స్ విడుదల.

మానవుని విజ్ఞాన వికాసం

రచన:- ఎ. ఎల్. కుర్సనోవ్

(సోవియట్ దేశవిజ్ఞాన శాస్త్రపరిషత్తుసభ్యుడు)

ప్రపంచం గురించి మనపరిజ్ఞానాన్ని ఎక్కువచేసిన న్యూక్లియర్ పదార్థ విజ్ఞానప్రగతి జీవశాస్త్రంలోనూ, వ్యవసాయరంగంలోనూ శాస్త్రవిజ్ఞానపరిశోధనకు గొప్పమాతావాన కాలాలను కల్గించింది. మానవుడు తయారుచేసిన రేడియోధార్మిక మూలపదార్థాలు, రేడియోధార్మికేతర ఐసోటోపులు యీనాడు పరిశోధనకు సులువుగా లభ్యమయే సాధనాలయాయి; సోవియట్ శాస్త్రజ్ఞులు వాటిని, మొక్కలకు ఆహారమిచ్చి పోషించడానికీ, వాటిపంటల నాణ్యాన్ని ఎక్కువచేయడానికీ నిర్దిష్టమైన పద్ధతులను కనుగొనడంతోనమై భాగ్యాన్ని వినియోగిస్తున్నారు.

రేడియో ధార్మికపదార్థం క్షయిస్తుండటవల్ల ఉత్పన్నమయేశక్తిని, విద్యుత్ కేంద్రాలలోనూ, కొత్తరకాలయింజన్లనూ నడపడానికి వినియోగించేందుకు ఇంజనీర్లు కృషిచేస్తూన్నారు. జీవశాస్త్రజ్ఞులు, వ్యవసాయ శాస్త్రజ్ఞులు ట్రేసర్ లక్షణాలను వినియోగించుకునేందుకు రేడియో ధార్మికముల పదార్థాలను ఉపయోగిస్తున్నారు.

మట్టిలో జరిగే ప్రక్రియలనూ, మొక్కలు పోషకపదార్థాలను జీర్ణించుకోవడాన్నీ, వాటిధాతువులలో వివిధయుగ్రమ పదార్థాలనుచదలనాన్నీ, వాటికణాలలో మెటబోలిజమ్ మొక్కల అతిసూక్ష్మమైన ప్రతిక్రియలనూ పరిశీలించడానికి ట్రేసర్ అణువులపద్ధతి, యింకేయితర పద్ధతికంటే కూడా బాగా వీలుకలిగిస్తుంది.

జీవశాస్త్ర, వ్యవసాయశాస్త్ర పరిశోధనాలయాలలో రేడియో ధార్మిక మూలపదార్థాలు విరివిగా ఉపయోగించడం ప్రారంభమై కొద్దికాలమే గడచింది. అయినప్పటికీ యీస్వల్పకాలంలో, ట్రేసర్ అణువులు వృక్షజీవానికి సంబంధించిన అనేకవిషయాలను వెల్లడించడానికి తోడ్పడ్డాయి. యీపరిజ్ఞానం వ్యవసాయ పంటలకు సరియైన ఆహారం (ఎరువులు) వెయ్యడానికీ, వాటిపట్ల జాగ్రత్తతీసుకోడానికీ వీలుకలిగిస్తూంది. జీవవిజ్ఞాన పరిశోధనలలో ఎంతెంత మోతాదుల రేడియోధార్మిక శక్తిని హానిలేకుండా ప్రయోగించవచ్చునోనిర్ణయించేందుకూ, ప్రాణుల (ఆర్గానిజమ్స్) నిర్మాణము, జీవనతత్వాలపై యింకా ఎక్కువగా ప్రభావం చూపడానికి పరిశోధనజరుగుతూంది.

మొక్కలపోషణద్వారా ఆహారమందించే పద్ధతివల్ల మొక్కల శారీరక ప్రక్రియలు మట్టిలో పెట్టుకోవడం అతిసులభం. అందువల్లనే అనేకమంది పరిశోధకులు, రేడియోధార్మిక భాస్వరం, సున్నము, గంధకము తదితరమూల పదార్థాలను ఉపయోగిస్తూ, మట్టిలో పోషకపదార్థాలనుజల్లడం, నిమట్టిలో మిశ్రితమైపోవడం, వాటిని మొక్కలు జీర్ణించుకోవడం—వీటికి సంబంధించిన విషయాలపై తమదృష్టిని కేంద్రీకరించారు. మొక్కలపట్టు మట్టిలోని సారమైన పదార్థాలను తీసుకోవడం గురించీ, ఆకుగాతి సుకొన్న పదార్థాలు పొందేయాత్నాల గురించీ మనకు యింకా పూర్వమున్న అభిప్రాయాలను మార్చివేసేటటువంటి ఫలితాలు పరిశోధనలవల్ల అప్పుడేలభ్యమైనాయి. ఈ వివరాల ఆధారంగా శాస్త్రజ్ఞులు, ఎరువుల ప్రయోగం, మట్టిలోఎరువులను వెదజల్లడం, మీద నుండి ఎరువులువెయ్యడం, నీటిపాయదల, అందులో మొక్కలకవసరమైన ఖనిజ పోషకపదార్థాలను కలపడం తెలుసుకోవలసిన వాటికి సంబంధించిన హేతుబద్ధమైన సూతన పద్ధతులను కనుగొంటున్నారు.

రేడియోధార్మిక మూలపదార్థాలను ఉపయోగించడంతో మొక్కశరీరంలోపోషకపదార్థాల (జీవసంబంధపదార్థాలు, నిర్జీవపదార్థాలు) చలనం, అక్కడి అవి నిలవకావడ, మొక్కబాణిని బాడు కోవడం, వివిధ అంగాలకు వాటిని పంపుకోవడం—వీటి పరిశీలన సాధ్యమైనది. అవసరమైన వ్యవసాయ శాస్త్ర పద్ధతులను ప్రయోగించి రైతులు, మొక్కలలో పోషకపదార్థాల చలనానికీ, నిలవకూ సంబంధించిన ప్రక్రియలను అదుపులో పెట్టుకు నే విషయాన్ని ఆచరణలో అప్పుడే అమలు జరపగలుగుతున్నారు. ఇది మొక్కలలోని వివిధ భాగాలలో గల పండుదార, పిండి, కొవ్వు, ప్రోటీన్లు, ఆహార పదార్థాలుగా గానుముడి పదార్థాలుగా గాని అత్యంత ముఖ్యమైన తదితర విలువైన పదార్థాలను ఎక్కువచేయ్యడానికి అనేకఅవకాశాలు కలిగిస్తూంది.

ట్రేసర్ అణువులపద్ధతి, మొక్కలలో పోషక పదార్థాలచలనం, నిలవ కావడాలను మాత్రమే కాకుండా అవి అమరుట యింకాయాచే మార్పునూ కూడా పరిశోధించడానికి వీలు కలిగిస్తూంది. రేడియోధార్మిక ఐసోటోపులు సాయంతోనే సోవియట్ శాస్త్రజ్ఞులు యిటీవల సంవత్సరాలలో మొక్కయొక్క కణాలలో జరుగుతున్న అనేక క్లిష్టమైన జీవసాయనిక ప్రక్రియలను బాగా తెలుసుకోగలిగారు. ఇతరవిషయాలతోబాటు కాంతిసంయోగీకరణాన్ని (ఫోటోసింథసిస్) పరిశోధించడంలో గమనార్హమైన ప్రగతిసాధించబడింది. ఈ ఫోటోసింథసిస్ భూమిమీదజరిగే ప్రధానమైనట్టి జీవసంబంధమైన ప్రక్రియ; యిది జీవసంబంధ మిశ్రమ పదార్థాలలో (ఆర్గానిక్ కాంపౌండ్స్) సౌరశక్తినిల కావడానికి దారితీస్తుంది.

కాబట్టి, మొక్కలజీవితాన్ని పరిశోధించడంలో రేడియోధార్మిక పదార్థాల వల్లనుండి ఉత్పన్నమయే శక్తిని ఉపయోగించడం జీవశాస్త్ర, వ్యవసాయ అభివృద్ధికి అత్యంత ప్రయోజకరమని మనంగుర్తించి చెప్పగలము.

మొక్కల జీవపరిణామ సూత్రాలను పరిశోధించడంలోనూ, పంటలను కాపాడుకోవడంలోనూ యింకా సూక్ష్మవిషయాలను సాధించడానికి యీ పరిశోధనా పద్ధతి సోవియట్ శాస్త్రజ్ఞులకు తోడ్పడుతుంది.

ఇప్పటి భేదాలు వ్యక్తిగతమైనవే

లోహియా వర్గం చర్యలపై శ్రీ ప్రేంభాషిణ్ వివరణ

సికింద్రాబాద్, సెప్టెం 12

హుయిదాబాద్; సికింద్రాబాద్ నగరాల్లోని పి. ఎస్. పి. కార్యకర్తల సమావేశములో ప్రసంగిస్తూ అఖిలభారత పి ఎస్. పి- సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమ భాషిణ్, జాతీయ కార్యవర్గానికి డా॥ లోహియాకు మళ్ళగల అభిప్రాయభేదాలు వ్యక్తిగతమయినవనని అభిప్రాయం వెల్లడించారు. ఈ విభేదాల్లో అకస్మాత్కారమైన విభేదాలు లేవని ఆయనఅన్నారు.

నిన్న గ్రెయిన్‌బజారు ధర్మశాలలో జరిగిన ఈ సమావేశానికి 200 మంది పి. ఎస్. పి. కార్యకర్తలు హాజరయ్యారు. రాష్ట్ర పి ఎస్. పి. అధ్యక్షులు రామమూర్తి సమావేశానికి అధ్యక్షతవహించారు.

డా॥ లోహియా అనుచరులు వైద్యముతో జయటికివెళ్ళి వేరే పార్టీనిస్థాపించుకుంటే చేసుకోవచ్చును గాని పార్టీలోనే ఉండి అక్కడ విధానాల ద్వారా వివిధయూనిట్లను విశిష్టమైన ప్రచారంచేయడం కగదని శ్రీ ప్రేమ భాషిణ్ అన్నారు. పాతస్నేహితులు అనేకులు విడిపోతున్నందుకు విచారాన్ని వెలిబుచ్చుతూ ఆయన పార్టీలోనే ఉండి సమస్యలను అవకాశాలను గుర్తించగలరని ఆశిస్తున్నానన్నారు. అనంతరం వారు ఎప్పుడైతే తమపార్టీ నిర్మించాలని నిశ్చయించారో అప్పుడే వారు సభ్యత్వాన్ని కోల్పోయినట్లు అనిపిస్తూ ఆయన స్పష్టపరిచారు.

హుయిదాబాద్ రాష్ట్రములోని పి. ఎస్. పి. కార్యకర్తలు చాలా మంది జాతీయ కార్యవర్గం వెనకనే నిలువగలరని పార్టీకై కార్యకర్తలు అక్కుశాస్త్రంతో పనిచేయాలని ఆయన అన్నారు.

శ్రీ ప్రేమభాషిణ్ ఈసాయంత్రం రైలులో విజయవాడవెళ్ళారు.

గ్రామవార్తలు

ఇబ్రాహింపట్నంలో వినోబా జయంతి

ఇబ్రాహింపట్నం, సెప్టెం 9

ఇబ్రాహింపట్నంలో భూదాన సమితిసభ్యులు జరిగిన వినోబాజయంతి సంకీర్తనములో ఒక బహిరంగసభ ఏర్పాటుచేయబడినది. సేవాగ్రామ ఆశ్రమ నివాసి గాంధీజీతనయుడయిన డా॥ ప్రభాకరజీ ఈసభలో పాల్గొన్నారు. ప్రార్థనానంతరము ప్రవచనములో డా॥ ప్రభాకరజీ భూదానోద్యమము కేవలము భూములసంపాదనకూరకు కాదని సమాజములో నూతన మూల్యములను సృష్టించుటకు పుట్టినదని. ఒక నెల పదయాత్ర సాగించుకూడచ్చిన శ్రీ లోకేశ్వరుడాఫ్, జరియు బాల్చంద్ శ్రీనివాసరావు గారలకు అభినందించిరి. శ్రీనివాసరావు, లోకేశ్వరుడాఫ్ గార్లు తమ అనుభవాలను తెలిపిరి.

గాంధీస్మారకనిధి సంచాలకులు కందిశ్రీనివాసరావు, యినాందారు, బి. రాంచంద్రారెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు మొదలగువారు సుమారు పాల్గొన్నారు. (200) మంది సభలో పాల్గొన్నారు. (200) మంది భూదానము (40) మంది సంపత్తిదానములు ఇచ్చిరి. సంపత్తి దానములో విద్యార్థులు ఎక్కువ పాల్గొన్నారు.

ప్రయివేటు వైద్యుల యూనియన్

జహీరాబాద్, సెప్టెం 12

డా॥ బి. బి. శాస్త్రి ఇంట 10వ తేదీజరిగిన వైద్యుల సమావేశంలో ప్రయివేటువైద్యుల యూనియన్ స్థాపనకు నిర్ణయించబడింది. స్వామి స్వాధ్యాయంజీ సూట్లాడుతూ ఆయుర్వేదవైద్యాన్ని అభివృద్ధి తేవలసిన ఆవశ్యకతను వెల్లడించారు. యూనియన్ నిబంధనావళి రచనకు 9 మంది గౌరవకమిటీ ఏర్పాటుచేయబడింది.

పి.డి.ఎఫ్. కు రాజీనామా

కామారెడ్డి, సెప్టెం 12

డా॥ నర్సాగౌడుగారిల్లు వ్రాస్తున్నారు:

నేను "పి.డి.యఫ్.పార్టీలో నాకు గల సంబంధమును తెంచుకొంటిని దానాపూర్ రెడ్డిగారిని పి.డి.ఎఫ్. కార్యకలాపాలతో ఎట్టి సంబంధము లేదని తిరిగి ప్రకటించుచున్నాను.

చేనేత కార్మికుల కూలివారిపై అమ్మకంపన్ను

భువనగిరి, సెప్టెం 12

భువనగిరిలో నాలుగు సంవత్సరములకుపూర్వము వంద చేనేతకార్మికులు నడుపుతూ 2001 కుటుంబాలకు జీవనోపాధి కల్పించేవారు. కానియిప్పుడు పోటీకి కట్టుబాటులేక అవి మూసివేసినాల్లు లేక అయిదారుగురు మాత్రమే మూసివేసినాల్లు నెలలుగడచిన కలుగుచున్నవి. ఈసంవత్సరం 22 శేకరాలు మూసివేయబడినవి. వీటిపై నాలుగువందల కుటుంబాలు ఆధారపడినవి. అందువల్ల సేల్స్‌టాక్స్ కట్టవలసినదిగా నోటీసులు రావడంవల్ల రాష్ట్రమంతా పూర్తిగా మూసివేయవలసి వచ్చినది. చేనేతకు అభివృద్ధికోరకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములు ఒకవంక కృషిచేస్తూ చేనేతవస్త్రాలపై ఇవ్వకోరాని పన్నుల భారమును మరొకవంక కూడదని యీమధ్యనే తెలుగుదేశం పి.డి.ఎఫ్. కార్యకర్తలతో ఎట్టి సంబంధము లేదని తిరిగి ప్రకటించుచున్నాను.

ఆదివారంనాడు జరుగవలసి యున్న సికింద్రాబాద్ సురభి నాటకము

అనివార్యకారణవల్ల ప్రదర్శనకు తప్పనందున టికెట్లు వాపసిచ్చబడినవి. యిది సెప్టెంబరు 14న తేదీ బుధవారంనాడు జరుగును ప్రకటించబడినది.

ఆస్ట్రేలియా సోషలిస్టునాయకుడు

మద్రాసు జెన్నీ స్టాన్లీ నిన్న రోజు బొంబాయినుండి మోటారులో తమిళనాడు పైహుయిదాబాద్ వచ్చినది.

ఆటోమొబైల్ ప్రొడక్షన్‌ఆఫ్ ఇండియా లిమిటెడ్‌వారు తయారుచేయబూనుకున్న 'లాంబరెట్టా' స్కూటర్లలో మొదటి స్కూటర్‌ను బొంబాయి మేయర్ శ్రీ ఎస్. సి. ఫుర్పాల ప్రారంభోత్సవం జరిపి కంపెనీకృషి సఫలంకావాలని ప్రార్థించారు. ప్రాచ్యదేశాల్లో స్కూటర్లు తయారుచేయడం ఇదేప్రథమం. చిత్రంలో స్కూటర్‌వద్ద నున్నవారు ఆటోమొబైల్స్ ప్రొడక్షన్ ఆఫ్ ఇండియా (బి) మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ పి- మాథేన్.

సీతాఫలమండి గ్రంథాలయం

ప్రథమ వార్షికోత్సవం

సికింద్రాబాద్, సెప్టెం 12

సీతాఫలమండి గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము 10 వ తేదీన శ్రీ దివాకర్ల వెంకటావధానిగారి (ఉస్మానియా విశ్వవిద్యాలయం) అధ్యక్షతన జరిగెను. శ్రీ వెంకటావధానిగారు తమతమ ప్రఖ్యాత తెలుగుతనాలు కవులు శ్రీ సి. నారాయణరెడ్డి, సి. భానుమతీరావు వి. జయ రామారావుగార్లు కావ్యగానమునుచేసిరి. హుయిదాబాదు సమాచార శాఖవారిచే వార్తా చలన చిత్ర ప్రదర్శనము జరుపబడెను. కార్యక్రమాయకులు పురపాలక సంఘసభ్యులు అగు శ్రీ వి. పుల్లిభాస్కరరావుగారు కూడా ప్రసంగించిరి. శ్రీ అవధానిగారు మరియు శ్రీ పుల్లిభాస్కరరావుగారు, విజ్ఞానాభివృద్ధికి సీతాఫలమండి వంటి పెద్దపట్టణ ప్రాంతములో ఇటువంటి గ్రంథాలయ అవసరమును గూర్చి ప్రసంగిస్తూ సీతాఫలమండి పురవాసులు ఇటువంటి సంస్థల అభివృద్ధి తోడ్పడాలని విజ్ఞప్తిచేసిరి. గ్రంథాలయ సహాయ కార్యదర్శి శ్రీ యం.ఎ. యస్. చలపతిరావుగారు గ్రంథాలయ సంవత్సర సంక్షిప్త నివేదికను సమర్పించి, హుయిదాబాద్ విద్యాశాఖాధికారి శ్రీ గోపాలరావు ఎత్తోటే, సికింద్రాబాదు మునిసిపల్ మేయరు శ్రీ ఎ. రంగనాథంగార్లు రీడింగ్ రూమ్, లైబ్రరీకి, పురజనులకు అగస్టు 15 తేదీ ఉత్సవ సందర్భమున త్రివర్ణ జెండాలను ఇచ్చినందులకు అభినందనములు సమర్పించబడెను:

1. పి. వార్డు కాలనీవాసులకు అన్నిధర్మాలా తగిన గవర్నమెంటు ప్రయివేటు స్కూలుస్థాపించుట; (2) మూసీ, నాల్గు మూలల లోపున సీతాఫలమండిలో నల్లాలు ఏర్పరచుట; (3) ఖాళీగా యున్న గవర్నమెంటుగారి లేక మునిసిపాలిటీ స్థలములో గాని భవన నిర్మాణమునకు సంస్థకు ఇవ్వవలెను; (4) హూబ్లీ సీతాఫలమండి సికింద్రాబాదు మునిసిపాలిటీలో కలిపివేయుట. కార్యక్రమము గ్రంథాలయ అధ్యక్షులు శ్రీ ఎ.వి. దీక్షితులుగారి వందన సమర్పణముతో ముగిసెను.

గోవా జైళ్ళలో 403 సత్యాగ్రహులు

బొంబాయి, సెప్టెం 12

గోవాలోని జైళ్లలో 403 మంది సత్యాగ్రహులు పోర్చుగీసు అధికారులు బంధించి ఉంచారని, దాదాపు 30 మంది రాజకీయ ఖైదీలను శిక్షలు విధించడ్డారనీ బొంబాయిలోని గోవాజాతీయ కాంగ్రెస్ కార్యాలయానికి తెలియవచ్చింది.

ఫిల్ములద్వారా అమెరికాకు కట్టుతున్న డబ్బు

లోకసభలో వివరణ

న్యూఢిల్లీ, సెప్టెం 12

ఈ సంవత్సరం జనవరినుండి జూలైలోగా మనదేశంలో అమెరికాధిపతులు ప్రదర్శించినందువల్ల అమెరికాకు చెల్లించిన ధనం రు. 1035000 ఉండనీ రష్యాకు అర్థంగా ఏమిస్తారు చెల్లింపవలసి రాకపోతే ఆర్థిక శాఖ మంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ వి. అర్. భగత్ లోకసభా ప్రశ్నోత్తరాలసమయంలో తెలిపారు. రష్యా, అమెరికాలమధ్య భారతదేశానికి యీవిధంగా ఫిల్ము ప్రదర్శనలవల్ల ఏమీ ముట్టలేదని కూడా ఆయన అన్నారు. మరో ప్రశ్నకాయన జవాబిస్తూ భారతీయ చిత్రాలకు అమెరికాలో గిరాకీ ఏమీ లేదని తెలిపారు.

రష్యాలో భారతీయులు శిక్షణకాలాలను పరిశీలించడానికి పార్లమెంటరీ కార్య ప్రతినిధివర్గం నియోగ యీనెలాఖరుకు అదుపుతుందని కూడా మరో ప్రశ్నకాయన జవాబిచ్చారు.

అఖిలభారత అంగాటు నేతకార్మికుల బిల్లుకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందనీ మహారాష్ట్ర బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలు కోరిందనీ శ్రీ వి. ఎన్. దాతార్ నేడొక ప్రశ్నకు జవాబుగా లోకసభలో తెలిపారు.

7 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న భారత్ ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ 1956 నాటికి పూర్తిఅయి పరిశ్రమారంభిస్తుందని కూడా ఒక ప్రశ్నకు ఆర్థిక శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సురజిత్ బనర్జీ యీ రోజు తెల్లపించారు.

కామర్స్ కాలేజీలో సప్లిమెంటరీ పరీక్షలు

హుయిదాబాదు, సెప్టెం 12

కామర్స్, బ్యాంకింగ్ డిప్లొమాల సప్లిమెంటరీ పరీక్షలను 1955 అక్టోబరు 3 నుండి 10 వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటలనుండి ఆరంభించుటకు నిర్ణయించబడినది. పరీక్షలు హైదరాబాదు దక్కన్- కాచీగూడ రైల్వే స్టేషన్ సమీపమున ఉన్న ప్రభుత్వ వాణిజ్య కళాశాలలో జరుపబడును.

అభ్యర్థులు విద్యాసంస్థల ద్వారా దరఖాస్తులు పెట్టుకొన్నారో అనంతరము తమ తమ హాలుటికెట్లను తీసుకోవాలి.

సంగారెడ్డి టౌనుకమిటీ

సాధించిన కార్యములు

సంగారెడ్డి, సెప్టెం 10

ఎన్నికలైన సంగారెడ్డి టౌనుకమిటీ యేర్పడినప్పటినుండి ఈదిశవ కార్యక్రమములు నెరవేర్చబడినవి.

బస్టాండ్ డాక్టర్ హోటళ్ళకున్న రోడ్డుకు సమీపమునకుండు స్థలము నందు పూర్వము గాంధీ విగ్రహమును స్థాపనజేయుటకు ఒకఆవరణంఖాళీగా యుండెను. అట్టిస్థలమున గాంధీవిగ్రహము స్థాపించబడలేదు. స్థలముమాత్రం గుర్తింపులు టాంగాలు నిలిచి మరికి దుర్వినియోగపడుచుండెను. అట్టిస్థలమున చదును చేసి పార్కుగా చేయబడినది. గాంధీ విగ్రహము స్థాపనకూడ దేయ ఆలోచన యున్నది.

టౌను పెద్దబావుడి జిల్లాబోర్డు అధీనములోనుండెను. దానిని డిస్ట్రిక్టుబోర్డునుండి ప్రయత్నపూర్వకముగా టౌను సంఘము స్వాధీనములోకి తీసుకోవలసినది. ప్రస్తుతము టౌను పెద్దబావుడి నుండి రు. 200 లు ఆదాయము టౌను సంఘమునకు చేర్చవలసినది.

సాగరరోడ్డు పెంటుకుండు కొత్తటోరియా భవనము. దీని ఆదాయము రు. 8000 లు జిల్లాబోర్డుకు చెందుచుండెను. అట్టి ఆదాయమును ఎంతో ప్రయత్నముమీద టౌను సంఘము మనకు రాబట్టుకోవడమైనది.

టౌను విద్యుద్దీపముల కొంతకాలం జిల్లాబోర్డుకుండి రు. 10,000 లు తీసుకోవడమైనది. క్లబ్బునుండి మొదలు ఇల్లిటూ చదువునవరకు దీపములు వెలుగుచున్నవి. ఈ నెల యిరవైయొకటి దీపములు లోపల టౌను చౌరస్తా యావరణమువరకు ఇనుపస్తంభములతో విద్యుద్దీపముల కాంతి వెలిగించబడును. న్యూయెల్ కరెంటికి పెండుకుఅనుమతినివ్వబడినది. వెంటనే కార్యక్రమము ఆరంభించబడును. పెద్దజనరేటరు పేర్కొంటు తెచ్చి టౌను అంతా విద్యుద్దీపములు అయ్యేటట్టు ప్రయత్నములు ఉన్నవి.

జిల్లాస్థానము సంగారెడ్డి అయినప్పటికి వ్యాపారకేంద్రము కానందున వివిధవృత్తులవారి జీవనమునకు ఆర్థిక కొరత యేర్పడియున్నది. ఈ కొరతను తీర్చుటకై గంజ్ నిర్మాణమునకు భూమితీసుకొనుటకు సంప్రదాయిస్తుంది- ఆ భూమికి ప్రతిఫలముయిచ్చి భూమి తీసుకున్న టౌను గంజ్ కార్యక్రమం ఆరంభించబడును- 6000 దుకాణాలు యిందులోగాను జరుపుటకు గాంచబడినది-

ఎన్నో సంవత్సరములనుండి టౌను లో రోడ్లన్నీ పూర్తిగా మరమ్మతు చేయుటకు మిట్టలు తేలియుండెను- వసతులవారి దృష్టినుండి మొదటిసారి బాగుచేయబడుచున్నవి- ఖైదీలచేతనూడ తీసికోబడినది-

సాధ్యమైనంతవరకు గ్రామస్థులకు ప్రయత్నములు టౌను సంఘముచేయుచున్నది- మెంబర్లనడుమ కొనసాగుచున్న ప్రయత్నములతో వారి సహకారముతో పనులు జరుపబడుతున్నవి-

టౌనులో ఎన్నో సంవత్సరములనుండి ఖాళీగాపడియున్న పనాభాన భూమి బాగుపడగల్గునట్లు దానిని యే ప్రతిఫలము లేకుండగానే, పి- డబ్ల్యు- డి- నుండి తీసుకొని కూరగాయల మార్కెట్టుగా నిర్మాణము జరుగుచున్నది- ఈ ప్రయత్నము టౌను మజలీసుకు యెంతో లాభమగుచున్నది-

టౌనులైబ్రరీ అభివృద్ధికి గృహ నిర్మాణములకు స్థలము వేలానుచేయుంచి దాదాపు రు 5000, లు టౌను సంఘమునకు ఆదాయంకూర్చబడినది- టౌను విస్తీర్ణతకు టౌను లోభక్త ప్రయత్నములు జరుగుచున్నవి-

వికలాంగులకు విద్యాబోధన

న్యూఢిల్లీ, సెప్టెం 12

వికలాంగుల విద్యాబోధన వ్యవహారాలను పరిశీలించడానికి భారత ప్రభుత్వం ఒక జాతీయకమిటీ సంఘాన్ని నియమించడానికి నిర్ణయించింది. అంధులకు, చెవిటివారికి, మూగవారికి, మానసికంగా వెనుకబడినవారికి సంబంధించిన విద్యావిషయాలలో ప్రవీణులైన వారికి, కేంద్ర ప్రభుత్వ విద్య, ఆరోగ్య మంత్రిత్వ శాఖలయొక్క కేంద్ర సాంఘికసంక్షేమ సంస్థయొక్క ప్రతినిధులు ఆ సంఘంలో సభ్యులుగా నియమిస్తారు.

ఈ కమిటీ సంఘంయొక్క ప్రధాన విధి బాధ్యతలు:- 1. చెవిటి, గ్రుడ్డి, మూగ, మానసికంగా వెనుకబడ్డవారికి విద్యాబోధన, శిక్షణ, ఉద్యోగ నడుపాయాలు, సాంఘిక, సాంస్కృతిక ప్రయోజనాల కల్పనలకు సంబంధించిన అన్ని విషయాలలోను భారత ప్రభుత్వానికి సలహాలివ్వడం, 2. క్రొత్త పథకాలను రూపొందించడం, 3. భారత ప్రభుత్వానికి, యీ రంగంలోని స్వచ్ఛంద సేవా సంస్థలకు సంధాన కర్తగా వ్యవహరించడం.

'రాత్రిపోయి తెల్లవారు వెట్లో, గోవా విముక్తికూడా అట్లే'

డా॥ కట్జూ

రాజగోపాల్, సెప్టెం 12

"రాత్రిపోయి సూర్యోదయం కావడమెంత అనివార్యమో గోవా దాస్యబంధంతెగి భారతదేశంలో లీనం కావడంకూడా అంతఅనివార్యమే" అని కేంద్రరక్షణమంత్రి డా॥ కె.ఎన్- కట్జూ ఇక్కడ గత శాంతియుగిన కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉద్ఘాటించారు.

మీరంతా ఓపికపట్టాలి, స్వాతంత్ర్య పరిరక్షణకు మంత్రాన్ని ప్రాణాయుతశక్తిని, ఓడనాలిపని శ్రీ కట్జూ ఉద్బోధించారు-

ఈ ఉపయోగకట్జూ జాంనగర్ మీదుగా విమానంలో ఢిల్లీ వెళ్ళారు- స్థానిక బార్ అసోసియేషన్ తన గౌరవార్థం జరిగిన సమావేశంలోమాట్లాడుతూ డా॥ కట్జూ తమ వృత్తిలో ఎంతో సాయపడగల సారస్వతం కొల్లలుగాఉందనీ చక్కనిస్థాట్టు గల నర్ ఆర్థర్ క్యాన్ డాయల్ రచనలను, షెర్లాక్ హోమ్స్ కథలను చదువవలసిందని లాయర్లకు సూచించారు-

సార్వగ్రహ వీరుల దినం

నేడు కేంద్రరక్షణమంత్రి డా॥ కట్జూ ఫిరోజ్‌పూర్‌లో జరుపబడుతున్న సార్వగ్రహ వీరులదినం కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 88 సంవత్సరాల క్రితం 21 మందిసిక్కు సైనికులు బ్రాహ్మణవాడ్డుల్లో సాంప్రదాయరేజ్ వద్దగల సార్వగ్రహ కోటలో జరిగిన యుద్ధంలో ధైర్యోత్సాహాలతో పోరాడి ఎవరికీలొంగక వీరమరణం పొందిన దినమిది. వీరంతా ఒక్కొక్కరి చేతిలో మరణించారు. వీరి స్మారకార్థం సార్వగ్రహ, అమృతసర్, ఫిరోజ్‌పూర్‌లలో స్మృతిచిహ్నాలను భారత ప్రభుత్వం నిర్మించింది. అప్పట్లో ఈ వీరులకుటుంబాల సహాయార్థం ప్రయత్నించిన నిధికి 31 వేల పౌండ్ల సిక్కువీరుల కుటుంబాలకు అందజేయడ్డాయి. అప్పటి విలువ రాణి 250 గిన్నీలు విలువచేయుచుంది.

ఈ సార్వగ్రహ వీరుల ఉదంతమును సార్వగ్రహిలో ఒకవద్ద ఒక కేంద్రాన్ని హవల్దార్ నాయకత్వాన 21 మందిమాత్రమే నరక్షిస్తున్నారు. కోటరక్షకుల సేవ చాలా దూరాన ఉంది. ఈ సమయంలో యీ 21 మందిని దాదాపు 10 వేలమంది ఎదుర్కొన్నారు. ఈ ప్రమాదస్థితి కోటలో వారికి సిగ్నల్స్ ద్వారా వీరు తెలిపినప్పటికీ సహాయం అందలేదు. ఈ పరిస్థితిలో వారు లొంగిపోయినా ఎవరూ విమర్శించలేదు కాదు. వారు వారలాదేయలేదు కనుక సైనికధర్మాన్ని నిర్వర్తించుకున్నారు. దైవ్య స్థయిర్యాలతో పోరాడారు. బ్యాక్‌గ్రౌండే నేలకొరిగారు. చివరకు మందుగుండు అయిపోతే కత్తి పాలాలను, భాయినెట్లను వాడారు. ఆఖరుసిక్కు వీరుడు తమ కామేడ్లకు వీడోర్లు సందేశాన్ని సిగ్నల్ దేసి ప్రాణాలిచ్చారు.

సార్వగ్రహి వీరదినం జరుపుకున్న సందర్భంలో ఆకుకూరాన్ని పేర్కొంటూ డా॥ కట్జూ పేర్కొన సందేశప్రకటన చేశారుకూడా. (యు- పి- ఐ)

విమానాలద్వారా సహాయం

బరిస్సా వరద ప్రాంతాల్లో

కటక్, సెప్టెం 12

ఇండియన్ ఎయర్‌లైన్స్‌కు చెందిన డకోటా విమానాలు గతయేడు లోజాలుగా 115 టన్నుల ఆహారధాన్యాలను వరద ప్రాంతాలవారికి అందజేశాయి. జతీ సింగపూర్, బిలాస్‌పూర్‌లకు యీ సహాయం అందింది.

నిన్న సాయంత్రం 5.45 హెలికాప్టర్లు భువనేశ్వర్ నేలయి వీటిలో వైద్యసౌకర్యాలు వరద ప్రాంతాలకు అందజేయబడతాయి.

ఇది

అందము గాను

శుభ్రము గాను

సువాసన గాను

ఉండే సమయము

ఆఫ్‌ఘాన్ స్నో

స్త్రీ యొక్క సౌందర్యమును నిలిపి పెంపొందించుటకు చర్మమును కోమలతను సున్నితత్వమును మెత్తగా ఉంచును.

ఆఫ్‌ఘాన్ స్నో

పాటనేవాలా

16-9-55 తేదీన బ్రహ్మాండమైన విడుదల.

ప్యారమౌంట్, సికింద్రాబాద్.

మనోహర ప్రొడక్షన్స్ వారి

మనోహర (తెలుగు)

తారాగణం:- టి. ఆర్. రాజకుమారి- కన్నాంబ- గిరిజ- పండరీబాయ్- శివాజి- గణేశన్- సదాశివరావు

పూర్ణ రిలీజ్.

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.